# INCLUSIVE CENTRE

- **Free Dental Check-up & Treatment Camp on 27.09.2024**

Organized free dental check-up and treatment camp as a part of SWATCHATA HI SEVA by the Unit I of National Service Scheme (NSS) of the college in association with Inclusive Center of the college under the guidance of Internal Quality Assurance Cell (IQAC) of the college with the partnership of VISHNU DENTAL COLLEGE, BHIMAVARAM. A group of 15 dental doctors led by Dr. K. S. Chaitanya Ram, MDS, Vishnu Dental Hospital, Bhimavaram screened all the I, II and III year students (220) and treated 115 students who were identified by some dental problems. They offered cleaning, scaling, filling and tooth extractions for free and severe problems like root canal, extraction of wisdom teeth, clips etc. were referred to the hospital. The camp was held from 10:00 am to 5 pm in the seminar hall. The head of the team Dr. K. S. Chaitanya Ram was felicitated by the Principal as a token of gratitude at the end of the program. Local leaders K. Surendra Kumar Raju, Ch. Satyanarayana Raju and N. Sriram visited the camp, applauded the doctor's team for giving free services and appreciated the principal for initiating such programs which benefited the student community.

**Arrangements for the Camp**






## Screening









## Treatment








**Felicitation**





## Team




## News Coverage



విశాలాంధ్ర

### 200 మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ నిర్వహిస్తున్న పదిహేను రోజుల స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇంక్లూసివ్ సెంటర్ తో కలసి ఐ క్యు ఏ సి అధ్వర్యంలో విష్ణు దంత వైద్య కళాశాల, భీమవరం వారి సౌజన్యంతో విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆమె తెలిపారు. వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రారంభించారు. విష్ణు డెంటల్ కళాశాల వైద్యులు డాక్టర్. కె. ఎస్. చైతన్య రామ్,యం డి ఎస్ అధ్వర్యంలోని పదిహేను మంది దంత వైద్యుల బృందం ఉదయం పది గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 220 మంది విద్యార్థులకు పరీక్షలను చేయగా అందులో 115 మంది విద్యార్థులు క్లీనింగ్, స్కేలింగ్, ఫిల్లింగ్ వంటి వైద్య చికిత్సలను ఉచితంగా అందుకున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి మధురాజు, డాక్టర్ సి. హెచ్. చైతన్య, డాక్టర్ కె. స్వరూప రాణి, అధ్యాపకులు డాక్టర్ జి. వి. శారదా దేవి, డాక్టర్ టి. అక్కిరాజు, ఎస్. వి. ఎన్. బి. శ్రీనివాసరావు, డాక్టర్ జి. వెంకట రావు, డాక్టర్ జి. వెంకటరమణ, కె. వి. గణేష్ కుమార్, పి. భాస్కర్ రావు, రమేష్ బాబు, బాలామణికంఠ, రాణిదుర్గ, స్వాతి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

Date: 28/09/2024, Edition: 100(West Godavari), Page: 3
Source : https://epaper.visalaandhra.com/



### 220 మందికి దంత పరీక్షలు

**ప్రజాశక్తి - గణపవరం**

గణపవరం డిగ్రీ కాలేజీలో శుక్రవారం విష్ణు దంతకాలేజీ సహకారంతో ఉచిత దంత శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి ప్రారంభించారు. శిబిరంలో 220 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. 115 మంది విద్యార్థులకు క్లినిక్, పిల్లింగ్, స్కెలింగ్ పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో విష్ణు దంత కాలేజీకి చెందిన 15 మంది వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూచంపూడి సురేంద్రకుమార్ రాజు, కాలేజీ వైస్ ప్రిన్సిపల్ వై.మధు రాజు, లెక్చరర్లు సిహెచ్ చైతన్య, కె.స్వరూపరాణి, జి.వెంకటరమణ, జి.వెంకటరావు, బాలమణికంఠ, టి.అక్కిరాజు పాల్గొన్నారు.

సాక్షి

# దంత వ్యాధులపై నిర్లక్ష్యం తగదు



ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

**గణపవరం:** దంత సమస్యలు, వ్యాధులపై నిర్లక్ష్యం తగదని, సకాలంలో వైద్యసేవలు పొందడంవల్ల దంతాలు ఆరోగ్యవంతంగా ఉంటాయని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ నిర్మలకుమారి అన్నారు. శుక్రవారం డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో భీమవరం విష్ణు దంత వైద్య కళాశాల దంత వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. దంత సంరక్షణపై వైద్యులు పలు సూచనలు ఇచ్చారు. దంత కళాశాల వైద్యుడు కేఎస్ చైతన్యరామ్ ఆధ్వర్యంలో 15మంది దంత వైద్యుల బృందం 230 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. వీరిలో 100 మందికి దంత సమస్యలు ఉన్నట్లు గుర్తించి, ప్రాథమిక దంత వైద్యసేవలు, మందులు అందజేశారు. కూసంపూడి సురేంద్ర, నడింపల్లి శ్రీరామ్, చింతలపాటి సత్యనారాయణరాజు, వైస్ ప్రిన్సిపల్ మదురాజు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ సీహెచ్ చైతన్య అధ్యాపకులు పాల్గొన్నారు.

28/09/2024 | Eluru(Denduluru) | Page : 9
Source : https://epaper.sakshi.com/